# పల్లెవాడు - పాము కథ

ఒక పల్లెవాడు చెఱువు గట్టు మీద నడుచుకుంటూ వెళ్తున్నాడు. అప్పుడు అతనికి చిన్న పాముపిల్ల కనపడింది. సరే పాపం అని దానిని ఇంటికి తీసుకుని వచ్చి పాలు పోసి పెంచటం మొదలు పెట్టాడు. కొన్నాళ్ళు అయ్యాక, ఆ పాము పెద్దది అయ్యింది. పెద్దది అయ్యాక , దాని కోరల్లో విషం బాగ వచ్చింది. అప్పుడు ఒక రోజు పల్లెవాడి కొడుకు , ఆ పాముతో ఆటలాడుతూ ఉండగా వాడిని కాటు వెయ్యటానికి చూసింది.

అది చూసి మన పల్లెవాడు, దానిని కఱ్ఱతో కొట్టి చంపివేశాడు.

## పిల్లలూ మరి ఇందులో నీతి ఏమిటి ?

## దుష్టులకు ఎప్పుడూ మేలు చేయరాదు. అలా చేస్తే , మేలు చేసినవాడికే కీడు తలపెడతారు వాళ్ళు.

**Keywords: Pamu katha, Telugu lO china pillala kathalu, Neeti Kathalu , Palle Vaadu**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com